* జిల్లా న్యాయవ్యవస్థ సబార్డినేట్ కాదు: సీజేఐ
* సునీతను సురక్షితంగా తీసుకొస్తం: నాసా
* పతంజలి పళ్ల పొడిలో చేపల అవశేషాలు!
* భూ అంతర్భాగంలో మరో ప్రాంతం గుర్తింపు!
* 156 ఎఫ్‌డీసీ డ్రగ్స్ నిషేధంపై స్టే

..లోపలి పేజీల్లో

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

ఆదివారం SUNDAY 1.9.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 12+4+32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 88 ‖ వెల (Price) రూ.8.00

చతుర్దశి

ఆదివారం, సూర్యోదయం: 6-02, సూర్యాస్తమయం: 6-29. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు శ్రావణ మాసం కృష్ణ పక్షం తిథి: చతుర్దశి తెల్లవారుజామున 5-22 వరకు. నక్షత్రం: ఆశ్లేష రాత్రి 9-49 వరకు. వర్జ్యం: ఉదయం 9-37 నుంచి ఉదయం 11-21 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-55 నుంచి సాయంత్రం 6-28 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-49 నుంచి సాయంత్రం 5-38 వరకు. అమృతకాలం: రాత్రి 8-03 నుంచి రాత్రి 9-48 వరకు. మాస శివరాత్రి.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


### ● పురుగుల అన్నం.. ప్రశ్నిస్తే వాతలు



రంగారెడ్డి జిల్లా పాలమాకులలోని కస్తూర్బా విద్యాలయంలో విద్యార్థినుల పరిస్థితి దయనీయంగా తయారైనది. పురుగుల అన్నం పెడుతుండడంతో ప్రశ్నించిన తమకు వాతలు పెడుతున్నట్టు విద్యార్థులు ఆరోపిస్తున్నారు. బాధలు చెప్పుకునేందుకు తల్లిదండ్రులను కూడా కలవనివ్వడం లేదని కన్నీరు పెట్టుకున్నారు. శనివారం కేజీబీవీని సందర్శించిన మాజీమంత్రులు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డితో విద్యార్థులు తమ బాధలు చెప్పుకుని భోరుమన్నారు. ఏడుస్తున్న బాలికలను సబిత ఓదార్చి ధైర్యం చెప్పారు.

### ● నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు..



పెద్దపల్లి జిల్లాలో విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. సీజనల్ వ్యాధులతో ప్రైవేట్, ప్రభుత్వ దవాఖానలు రోగులతో నిండిపోతున్నాయి. జిల్లాకేంద్ర దవాఖానలో సాధారణ రోజుల్లో 300-400 మధ్య ఉండే ఓపీ ప్రస్తుతం 900కు చేరుకున్నది. ఈ క్రమంలో ఇన్‌పేషెంట్ల సంఖ్య కూడా భారీగా పెరిగింది. 50 పడకలున్న ఈ దవాఖానలో చేరుతున్న వారి సంఖ్య పెరుగుతుండడంతో గదులు లేక వరండాలో ఇలా మడత మంచాలు ఏర్పాటు చేసి చికిత్స అందిస్తున్నారు.

### ● ఎవుసం... ఎంత కష్టమైపాయె



కాంగ్రెస్ పాలనొచ్చింది.. హాయిగా బతుకుతున్న రైతన్నల జీవితాలను దుర్భరం చేసింది. కాంగ్రెస్ గత పాలనలో ఎరువుల కోసం రైతులు క్యూలో చెప్పులు పెట్టేవారు. విత్తనాలు కోసం పడిగాపులు పడేవారు. కరెంటు ఎప్పుడొస్తుందో తెలియక బాయిల కాడ నిద్రపోయేవారు. ఇప్పుడు రుణాలు రెన్యువల్ చేయించుకునేందుకు టోకెన్లు దొరక్క ఇలా బ్యాంకుల వద్ద నిద్రపోతున్నారు. సిద్దిపేట జిల్లా తొగుట ఏపీజీవీబీ వద్ద శుక్రవారం రాత్రి కనిపించిన దృశ్యమిది.

# రాష్ట్రానికి రెడ్ అలర్ట్

## మరో రెండ్రోజులు అత్యంత భారీ వర్షాలు

**కరీంనగర్‌లో కూలిన దేవాలయం పైకప్పు .. నల్లగొండలో కొట్టుకుపోయిన వంతెన**

**ఇంటిపైకప్పు కూలి ఒకరు.. పిడుగుపాటుకు మరొకరు.. కరెంట్‌షాక్‌తో ఇంకొకరు మృతి**

**సింగరేణిలో నిలిచిన బొగ్గు ఉత్పత్తి.. శ్రీశైలం ప్రాజెక్టుకు 4.10 లక్షల క్యూసెక్కుల వరద**

**లోతట్టు ప్రాంతాల ప్రజలను తరలించండి**

**కలెక్టరేట్లలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటుచేయండి**

**తక్షణ సహాయ చర్యలు చేపట్టండి: సీఎం రేవంత్**

**అధికారులు సెలవులు పెట్టొద్దు: మంత్రుల ఆదేశాలు**

**రెస్క్యూకు 24 బోట్లతో సిద్ధం: అగ్నిమాపకశాఖ**

**ఏపీలో ఎడతెరిపిలేని వర్షాలు.. పలు రైళ్లు రద్దు**

**విరిగిపడిన కొండ చరియలు.. నలుగురు మృతి**

అరేబియా సముద్రంలో ఏర్పడిన అస్నా తుఫాను ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. మరో రెండ్రోజులు భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదన్న వాతావరణశాఖ హెచ్చరికలతో అప్రమత్తమైన ప్రభుత్వం ముందస్తు చర్యలు ప్రారంభించింది. కలెక్టరేట్లలో కంట్రోలు రూములు ఏర్పాటు చేయాలని ఆదేశించిది. ఇరిగేషన్, హెల్త్ సిబ్బందికి సెలవులు రద్దుచేసింది. అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనేందుకు ఎస్డీఆర్‌ఎఫ్ 50 మంది సిబ్బందితో 24 రెస్క్యూ బోట్లను సిద్ధం చేసింది. మరోవైపు, ఎడతెరిపిలేని వర్షాలతో జనజీవనం అతలాకుతలమైంది. రాష్ట్రవ్యాప్తంగా ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. రవాణవ్యవస్థ అతలాకుతలమైనది. › 5



భారీ వర్షానికి వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల కేంద్రంలో కూలిన కట్టమ్మ ఇల్లు

**24 గంటల్లో నమోదైన వర్షపాతం వివరాలు**

సూర్యాపేట జిల్లా
* లక్కవరం రోడ్డు 29.88cm
* చిల్కూరు 28.53cm
* మట్టపల్లి 26.70cm

ములుగు జిల్లా
* తాడ్వాయి 23.08 cm

మహబూబాబాద్
* ఇనుగుర్తి 21.50cm

ఖమ్మం జిల్లా
* ఎర్రుపాలెం 21.33 cm
* మధిర (ఏఆర్‌ఎస్) 20.25

సూర్యాపేట జిల్లా
* తొగర్రాయి 19.03
* రఘునాథపాలెం 18.98

ఖమ్మం జిల్లా
* మధిర 18.95

# రేవంత్‌తో ఢిల్లీ కటీఫ్!

## సీఎంపై రాహుల్ అసంతృప్తి.. అధిష్ఠానంతో పెరిగిన గ్యాప్

### నాడు రేవంత్ ఏం చెప్పినా తలూపిన పెద్దలు

నెలలుగా నానుతున్న పీసీసీ చీఫ్, మంత్రివర్గ విస్తరణ

అదిగో ఇదిగో అంటూ అభాసుపాలవుతున్న సీఎం

రేవంత్‌తో అంటీముట్టనట్టుగా 'గాంధీ'లు

ఢిల్లీలో అపాయింట్‌మెంట్ కోసం సీఎం తంటాలు

తెలంగాణలో సభలకు రావాలంటూ పదే పదే విజ్ఞప్తి


రేవంత్ విజ్ఞప్తులను పట్టించుకోని రాహుల్‌గాంధీ

ముఖ్యమంత్రి తీరుపై గుర్రుగా ఉన్న మల్లికార్జున్ ఖర్గే

అదును చూసి పావులు కదుపుతున్న పార్టీ చీఫ్

ఉక్కిరిబిక్కిరవుతున్న సీఎం రేవంత్‌రెడ్డి

### నేడు ఎదురుచూపులే తప్ప ఫలితం సున్నా



కొత్త పీసీసీ చీఫ్ ఎంపిక కూడా నెలలుగా ఢిల్లీ-హైదరాబాద్ మధ్య నలిగిపోతూనే ఉన్నది. సీఎం, మంత్రులు ఢిల్లీకి వెళ్లిన ప్రతిసారి కొత్త పేరు తెర మీదికి వస్తున్నది. ఈరోజు సాయంత్రం ప్రకటన వస్తుంది.. అంటూ ఎన్నో రోజులుగా ఊరిస్తూనే ఉన్నారు. ఆశావహులకు టికెట్ ఖర్చులు తప్ప అక్కడ తేలిందేమీ లేదు.

త్వరలో క్యాబినెట్ విస్తరణ.. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి సీఎం సహా మంత్రులు, కాంగ్రెస్ నేతల నోళ్లలో నానుతున్న మాట ఇది. ఎక్కే విమానం, దిగే విమానం అన్నట్టుగా సీఎం రేవంత్ రెడ్డి కాలికి బలపం కట్టుకొని హైదరాబాద్- ఢిల్లీ మధ్య చక్కర్లు కొడుతున్నారు. ఈ విషయం మీదనే ఐదారుసార్లు ఢిల్లీకి వెళ్లారు. ఓ దశలో మంత్రివర్గ విస్తరణకు రాజ్‌భవన్‌లో ఏర్పాట్లు కూడా జరిగిపోయాయి. కానీ ఇప్పటివరకు తేలలేదు.


హైదరాబాద్, ఆగస్టు 31 (నమస్తే తెలంగాణ): సీఎం రేవంత్‌రెడ్డికి, కాంగ్రెస్ అధిష్ఠానానికి మధ్య సంబంధాలు దెబ్బతిన్నట్టు జోరుగా ప్రచారం సాగుతున్నది. ఢిల్లీ పెద్దలు కొన్ని రోజులుగా రేవంత్‌తో అంటీముట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ వర్గాలే చెప్తున్నాయి. ఇందుకు పైన పేర్కొన్న ఘటనలను ఉదాహరణలుగా చెప్తున్నారు. ఎన్నికలకు ముందు ఢిల్లీలో ఆడిందే ఆట.. పాడిందే › 2వ పేజీలో

### టార్గెట్ పొంగులేటి!

* రేవంత్‌కు, మంత్రికి మధ్య గ్యాప్?
* నెక్ట్స్ సీఎం ఆయనేనన్న ప్రచారం
* పార్టీ ఫిరాయింపుల్లో కీలక పాత్ర
* ప్రభుత్వంలో పొంగులేటి ప్రాధాన్యం తగ్గించే ప్రయత్నాలు!
* ఇమేజ్ డ్యామేజ్ చేసేలా ఎత్తులు › 5

త్వరలో రాహుల్‌గాంధీ వస్తారు.. ఇది కూడా ఎదురు చూపుల తంతుగానే మిగిలిపోయింది. వరంగల్ రైతు డిక్లరేషన్‌లో రాహుల్‌గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేశాం. త్వరలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తాం అంటూ నెలలుగా ఊదరగొడుతున్నారే తప్ప కార్యరూపం దాల్చడం లేదు. ఆగస్టు 15 నాటికి రుణమాఫీ పూర్తి చేశామని, నెలాఖరులో సభ నిర్వహిస్తామని చెప్పినా.. రాహుల్ 'ఊహూ' అనడంతో వెనక్కి తగ్గక తప్పలేదు.

పోచారం శ్రీనివాస్‌రెడ్డికి ప్రభుత్వ సలహాదారుగా, గుత్తా అమిత్ రెడ్డిని డెయిరీ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమిస్తూ ఉత్తర్వులు కూడా జారీ అయ్యాయి. కానీ.. ఇప్పటివరకు వారు బాధ్యతలు తీసుకోలేదు. అధిష్ఠానం నుంచి గ్రీన్ సిగ్నల్ రాక పోవడమే ఇందుకు కారణమని చర్చ జరుగుతున్నది.



### కారవాన్లలో రహస్య కెమెరాలు

నటీమణుల వీడియోలు చూస్తుంటే హెచ్చరించా

మాలీవుడ్‌పై బాంబు పేల్చిన ప్రముఖ నటి రాధిక › 7

### కోతుల దండయాత్ర!

సూర్యాపేటలో జనంపైకి ఎగబడి గాయపరుస్తున్న వానరాలు

పంటలనూ నాశనం చేయడంతో రైతులకు నష్టం › 6


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 72 | 99 | 175 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 121 | 200 |

Conditions Apply

Issued in the interest of consumers


# నోట్ల కట్టలతో దొరికినోళ్లే డెకాయిట్లు

## నోరు అదుపులో పెట్టుకోకుంటే ప్రజలే బుద్ధి చెప్తారు.. ఉత్తమ్‌పై జగదీశ్‌రెడ్డి ఆగ్రహం

**కాంగ్రెస్ ముఠానే రాష్ట్రాన్ని ముంచింది: హరీశ్ ఫైర్**

**కేసీఆర్‌ను తిడితే సీఎం అయిత అనుకుంటున్నవా?**

**రాజగోపాల్‌రెడ్డి మాటలకు ఉబ్బిపోయినవా?**

**బజారు భాషలో రేవంత్‌రెడ్డిని మించిపోవాలని అనుకుంటున్నవా? : వేముల ప్రశాంత్‌రెడ్డి నిలదీత**

**ప్రాజెక్టులపై అవగాహన లేక కేసీఆర్‌పై విమర్శలు**

**సమ్మక్క బరాజ్ లేకుంటే దేవాదులకు నీళ్లెక్కడివి?**

**ఉత్తమ్‌వి చిల్లర మాటలు: దాస్యం మండిపాటు**



'డెకాయిట్' అంటూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్‌ఎస్ నాయకులు భగ్గుమన్నారు. ములుగు జిల్లాలో దేవాదుల ప్రాజెక్టుపై నిర్వహించిన సమీక్ష సందర్భంగా ఆయన కేసీఆర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఉత్తమ్‌కు మతి భ్రమించినట్టున్నదని, రాష్ట్రంలో నోట్ల కట్టలతో దొరికిన దొంగలే డెకాయిట్లు అని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి మండిపడ్డారు. ఉత్తమ్ నోరు అదుపులో పెట్టుకోకుంటే ప్రజలే తగ్గిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ప్రాణాలను పణంగా పెట్టి సాధించిన తెలంగాణను, పదేండ్లలోనే దేశానికి ఆదర్శంగా నిలిపిన కేసీఆర్‌ను అలా అనేందుకు ఉత్తమ్‌కు నోరెలా వచ్చిందని మాజీ మంత్రి హరీశ్ నిలదీశారు. 'ఉత్తమ్ తనకు తాను ముఖ్యమంత్రిగా ఊహించుకొని రేవంత్‌రెడ్డిలా బూతులు మాట్లాడుతున్నాడా? లేక రేవంత్‌రెడ్డిని మించి కేసీఆర్‌ను తిడితే ముఖ్యమంత్రి అవుతానని అనుకుంటున్నాడా? రాజగోపాల్‌రెడ్డి పొగడ్తలకు ఉబ్బిపోయి సీఎం పదవిపై కలలుకంటున్నడా' అంటూ మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి దెప్పిపొడిచారు. సాగునీటి ప్రాజెక్టులపై కాంగ్రెస్ మంత్రులకు అవగాహనే లేదని, అందుకే కేసీఆర్‌ను టార్గెట్ చేసుకొని విమర్శిస్తున్నారని, మంత్రి ఉత్తమ్ చిల్లరమాటలు మాట్లాడుతున్నారని మాజీ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ సహా, బీఆర్‌ఎస్ ముఖ్యనేతలు విరుచుకుపడ్డారు. › 3



## మాపై విచారణా.. సహించం

సాధారణంగా ఏదైనా కుంభకోణం జరిగినప్పుడు విచారణకు ఆదేశించాలని ప్రజలు డిమాండ్ చేయడం సహజం. కానీ, కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్ణాటకలో అందుకు భిన్నంగా కాంగ్రెస్ నేతలు ధర్నా నిర్వహించారు. దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన 'ముడా' స్కాంలో ఇరుక్కున్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పీకల్లోతు కష్టాల్లో ఉన్నారు. గవర్నర్ తావర్‌చంద్ గెహ్లాట్ దీనిపై విచారణకు ఆదేశించారు. ఇలాంటి పరిస్థితుల్లో మరెవరైనా ఉంటే నైతిక విలువలకు కట్టుబడి రాజీనామా చేసి ఉండేవారు. తాను ఏ తప్పూ చేయలేదని నిరూపించుకునేవారు. కానీ, ఇక్కడి కాంగ్రెస్ నేతలు మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. గవర్నర్ ఆదేశాలను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ నేతలు శనివారం బెంగళూరులో 'రాజ్‌భవన్ చలో'అంటూ నిరసన చేపట్టారు. ఇది చూసిన ప్రజలు 'ఇదెక్కడి విడ్డూర'మంటూ ముక్కున వేలేసుకున్నారు. › 7

# సూరం చెరువు కబ్జా నిజమే





**ఇంకో నీటి వనరును కూడా మట్టితో పూడ్చారు**

**దీనిపై ఉత్తమ్‌కు, అధికారులకు ఫిర్యాదు చేశా**

**ఆ ప్రాజెక్టు నుంచి నేను ఎప్పుడో తప్పుకున్నా**

**'నమస్తే' కథనంపై కాంగ్రెస్ నేత కేఎల్‌ఆర్ వెల్లడి**

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, ఆగస్టు 31 (నమస్తే తెలంగాణ)/మహేశ్వరం: శ్రీశైలం జాతీయ రహదారి పక్కనే చేసిన రియల్ వెంచర్‌తో సూరం చెరువు కబ్జాకు గురైన మాట వాస్తవమేనని మహేశ్వరం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్‌ఆర్) తెలిపారు. ఆ ప్రాజెక్టు నుంచి తాను గతంలోనే తప్పుకున్నానని చెప్పారు. కబ్జాకు గురైన 60.32 ఎకరాల సూరం చెరువుపై 'నమస్తే తెలంగాణ'లో శనివారం 'హైడ్రా... ఇటు చూడు - చెరువులో కాంగ్రెస్ నేత వెంచర్' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన కేఎల్‌ఆర్ నమస్తే తెలంగాణతో మాట్లాడుతూ.. ఆ వెంచర్‌ను తాను ప్రారంభించిన మాట నిజమేనని, ఆ సమయంలో చెరువు భూముల్లో తాము లేఅవుట్ వేయలేదని చెప్పారు. వర్టెక్స్ వీవీ రాయవర్మ ప్రవేశించిన తర్వాత చెరువు భూమిని కబ్జా చేస్తుండటంతో ఆ ప్రాజెక్టు నుంచి › 8వ పేజీలో



### మాజీ సర్పంచుల సమరశంఖం

అసెంబ్లీ ఎదుట నిరసన ప్రదర్శన › 6

పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్

ఈసీ, పీఆర్ సెక్రటరీకి వినతిపత్రాలు

### ఏపీకి పునరావాస కేంద్రంగా తెలంగాణ

అత్యంత కీలక పదవుల్లో పొరుగు రాష్ట్రం అధికారులు

తెలంగాణ వచ్చినా ఇంకా ఏపీ వారికేనా పదవులు?

కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తెలంగాణవాదుల ఆగ్రహం › 8